# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5


## వ్యక్తిపై దాడి కేసు నమోదు

ఎల్లారెడ్డి ఏప్రిల్- 24( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద గ్రామానికి చెందిన మాలోత్ గురునాథ్, సంవత్సరం క్రితం తన గ్రామస్తుడు మలావత్ సోమేశ్వర్ పొలంలో కేజ్విల్ పని చేశాడు. అయితే, ఆ పనికి సంబంధించిన పారితోషికాన్ని సోమేశ్వర్ ఇప్పటివరకు చెల్లించలేదని తెలిసింది.ఈ నెల 23వ తేదీన సోమేశ్వర్ తన పొలంలో హార్వెస్టర్ మిషన్ ద్వారా వరి కోయించనున్నాడని తెలుసుకున్న గురునాథ్, తనకు బాకీ డబ్బులు చెల్లిస్తేనే కోత పనిని కొనసాగించాలని మిషన్ డ్రైవర్‌కు సూచించాడు.ఈ విషయంపై ఆగ్రహించిన సోమేశ్వర్, గురునాథ్ ఇంటికి వెళ్లి అక్కడ ఉన్న పోయి గొట్టంతో దాడి చేసి అతని తలకు మరియు చేతికి తీవ్ర గాయాలు కలిగించాడని, గురునాథ్ భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## భూభారత్ చట్టంపై ప్రజలకు

# అవగాహన కల్పించాలి




### జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి)** భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం బిర్కూర్, నసురుల్లాబాద్ రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత ..మిగతా 5లో




## ఇంటర్ విద్యార్థులకు

# జాబ్ మేళా

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. హెచ్ సి ఎల్ టెక్నో బి. ఎ ,జిల్లాలో మే 6న మంగళవారం సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. అదేవిధంగా జిల్లాలో హెచ్సిఎల్ టెక్నాలజీ వారు నిర్వహిస్తున్న టెక్నో బి ప్రోగ్రాం కొరకు 2024 మరియు 2025లిసంవత్సరం లో ఇంటర్ పూర్తి చేసుకున్న వారు. ఎంపీసీ, ఎం ఇ సి, బైపీసీ ఒకేషనల్, కంప్యూటర్స్ విద్యార్థులకు , మే 6న మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ డిగ్రీ (ఆర్ట్స్ మరియు సైన్స్) కళాశాల ఆడిటోరియం, కామారెడ్డి లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ.ఆశిష్ సాంగ్వాన్ గారు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో గతంలో 60కి పైగా విద్యార్థుల లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. దీనిలో భాగంగా మే 6న జిల్లా లోని ..మిగతా 2లో

# మిస్సింగ్ టు మర్డర్..?

### పోలీసుల దర్యాప్తులో బహిర్గతమైన దారుణ నేరం భార్య, ప్రియుడు, ఇద్దరు స్నేహితులు కలసి పన్నిన ఘోర కుట్ర..,? ఈ ఘటనలో భాగంగా ఎస్సై సస్పెండ్..?




రామారెడ్డి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి): గత రెండు మూడు రోజుల నుండి జరుగుతున్న దర్యాప్తులో భాగంగా పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఉదయం రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామారెడ్డి గ్రామానికి చెందిన గొల్ల తిరుపతి,(45) వృత్తి: వ్యవసాయం, కులం: గొల్ల, R/o ఈసన్నపల్లి, గ్రామం రామారెడ్డి మండలం అనే వ్యక్తి గత సంవత్సర కాలం నుండి కనిపించక పోవడంతో ..మిగతా 2లో



## ఇక్బాల్ కుటుంబంను పరామర్శించిన ఎంపీ సురేష్ షెట్కార్

**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి** ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ పరామర్శించారు. బీర్కూరు మండలం దామరంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఇక్బాల్ కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. గురువారం ఎంపీ సెట్కార్ ఆయన స్వగృహం కు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు ద్రోణ వల్లి సతీష్, కమ్మ సత్యనారాయణ, మాసాని శ్రీనివాసరెడ్డి, కమలాకర్ రెడ్డి, మంత్రి గణేష్ తదితరులు

## మిస్సింగ్ టు మర్డర్..?

**మొదటి పేజీ తరువాయి...**

అతని అన్న గొల్ల నాగ మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడినది. ఈ కేసులో, కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి ఏ.ఎస్.పీ. బి.చైతన్య రెడ్డి, ఐపీఎస్., ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేయబడినది. తాజా దర్యాప్తులో ఈ మిస్సింగ్ కేసు హత్య కేసుగా గుర్తించడం జరిగింది.పోలీసుల విచారణలో అనేక అనుమానాస్పద అంశాలు వెలుగులోకి వచ్చాయి. తుది విచారణలో తేలింది ఏమనగా, గొల్ల తిరుపతి భార్య మనెవ్వ, ఆమె ప్రియుడు కందూరి పెద్ద లింబయ్య , అలియాస్ లింబాద్రి నివాసం ఈసన్నపల్లి మరియు అతడి స్నేహితులు షేక్ హయ్యత్ (భాషా) మరియు ధరణి లింబయ్య అనే నలుగురు కలిసి పథకం ప్రకారం తిరుపతిని హత్యచేసినట్లు తేలింది. పోలీసుల విచారణలో వెల్లడైన విషయాల ప్రకారం గతంలో గల్ఫ్ దేశంలో పనిచేసిన గొల్ల తిరుపతి, ఇటీవల తన గ్రామానికి తిరిగొచ్చిన తరువాత, అతని భార్య మనెవ్వకు అదే గ్రామానికి చెందిన కందూరి లింబయ్యతో ఏర్పడిన అక్రమ సంబంధం అడ్డంకిగా మారింది. దీంతో కందూరి లింబయ్య తన స్నేహితులు అయిన షేక్ హయ్యత్ (భాషా) మరియు ధరణి లింబయ్య అను వారికి గొల్ల తిరుపతిని హత్య చేయుటకు డబ్బులు ఇవ్వడం జరిగినది. ఈ నలుగురు కలసి, తిరుపతిని హత్య చేయాలని పథకం రచించారు. తాము రూపొందించిన పథకం ప్రకారం, ఫిబ్రవరి 19, 2024న రాత్రి “మందు తాగుదాం” అనే నెపంతో తిరుపతిని కారులో రామారెడ్డి నుంచి ఎక్కించుకొని, నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని గల “డొంకల్” గ్రామ శివార్లలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి, మందు తాగించి, మత్తులో ఉన్న సమయంలో తిరుపతి మెడకు టవల్ తో గట్టిగా లాగి హత్యచేశారు. అనంతరం వారితో తీసుకెళ్లిన పెట్రోల్ పోసి శవాన్ని ఎవరు గుర్తుపట్టకుండా తగులబెట్టారు. మరుసటి రోజు కాలిపోయిన ఎముకలను అక్కడే గొయ్యి తీసి పూడ్చి పెట్టారు. నిందితులు చూపిన ఆధారాల మేరకు, తహసీల్దార్ గారి ఆధ్వర్యంలో 24.04.2025 న మృతునికి సంబంధించిన అవశేషాలు బయట తీసి, ఎగ్జామినేషన్ పంచనామా నిర్వహించబడింది. కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతుంది.ఈ నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి హత్యకు వాడిన ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లు, 3 సెల్‌ఫోన్లు, రూ.10,000/- నగదు మరియు ఇతరత్రా వస్తువులు స్వాధీనం చేసుకొనబడినది.

**నిందితుల వివరాలు:**

ఎ 1) కందూరి లింబయ్య అలియాస్ లింబాద్రి, వయస్సు: (41) నివాసం ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలం, ఎ 2) షేక్ హయ్యత్ (భాషా) 24 నివాసం రామారెడ్డి గ్రామం, రామారెడ్డి మండలం

ఎ 3) ధరణి లింబయ్య, తండ్రి: సర్దార్, వయస్సు ( 75) నివాసం: ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలం

ఎ 4) గొల్ల మనెవ్వ, భర్త: తిరుపతి, వయస్సు (40) నివాసం: ఇసన్నపల్లి గ్రామం, రామారెడ్డి మండలం ఈ కేసు దర్యాప్తులో చురుకుగా పాల్గొని మర్డర్ కేసును ఛేదించిన కామారెడ్డి రూరల్ సీఐ శ్రీ ఎస్. రామన్ ని మరియు క్రైం టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ . యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్, అభినందించడం జరిగినది. ఆదేవిదముగా సంఘర్షణలకు తావు లేకుండా, చట్టబద్ధంగా న్యాయం జరగడం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తున్నాం అని అన్నారు.

### టెర్రరిస్ట్ అటాక్‌లో అసువులు బాసిన అమరులకు

# మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాళి

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో జమ్మూ కాశ్మీర్ పహల్గాం టెర్రరిస్ట్ అటాక్ లో అసువులు బాసిన అమరులకు పూలతో నివాళి అర్పించి కాసేపు మౌనం పాటించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే. వేముల ప్రశాంత్ రెడ్డి.హాజరైన పార్టీ శ్రేణులు..



**వేముల ప్రశాంత్ రెడ్డి పాయింట్స్...**

జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో తీవ్రవాదులు అమాయక యాత్రికులపై చేసిన దాడిని %దీ=వా% పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

భారత దేశాన్ని ఎదుర్కొనే దమ్ములేక శత్రుదేశాలు చేస్తున్న ఒక పిరికిపందా మరియు హేయమైన చర్య.

టెర్రరిస్ట్ అటాక్ లో అసువులు బాసిన అమరులకు %దీ=వా% పార్టీ పక్షాన నివాళులు,సంతాపం,ప్రగాఢ సానుభూతి తెలుయజేసిన ఎమ్మెల్యే వేముల

ఇంటలీజెన్స్ వైఫల్యం వల్లనే ముష్కరులు ఈ చర్యకు పాల్పడే సాహసం చేశారు.

ఇటువంటి చర్యలు జరగటం బాధాకరం.మళ్ళీ ఇలాంటి దాడులు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేయడం,ఇంటలీజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

భారత సైన్యం,భారత వ్యవస్థ గొప్ప జాతీయ వాదంతో ముందుకు వెళ్తుంది.

భారత సైన్యం ,ప్రజల్లో, ఆత్మస్థైర్యం దెబ్బ తినకుండా దాడులు చేసిన ముష్కరులపై చెంపపెట్టు లాంటి చర్యలు కేంద్రప్రభుత్వం తీసుకోవాలి అని %దీ=వా% పార్టీ డిమాండ్ చేస్తుంది. దాడులు చేసిన వారిపై ,ప్రోత్సహించిన సంస్థలపై, శత్రు దేశాలకు భారతదేశ పక్షాన దీటైన జవాబు చెప్పాలి. భారత దేశ అస్థిత్వాన్ని దెబ్బతీసే వారిపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు , భారత సైన్యానికి యావత్ భారతదేశం పౌరులుగా ముక్తకంఠంతో మద్దతు తెలుపుతాం.



## ఇంటర్ విద్యార్థులకు

# జాబ్ మేళా

**మొదటి పేజీ తరువాయి...**

అర్హతగల ప్రతి ఒక్క విద్యార్థి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి శ్రీ. షేక్ సలాం గారు మరియు హెచ్ సి ఎల్ ప్రతినిధి తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ మరియు ప్రవేట్ కళాశాలలో లో 75% ఓవరాల్ గాను, 60% మ్యాతమాటిక్స్ లో మార్కులు పొంది అర్హులైన అభ్యర్థులు

త (1) పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,

(2) ఇంటర్మీడియట్ 2025 సర్టిఫికెట్ నకలు

(3) ఆధార్ కార్డు నకలు,

(5) ఆండ్రాయిడ్ మొబైల్ తో డ్రైవ్ స్థలానికి హాజరుకావాలని కోరారు.

మరియు పూర్తి వివరాలకు ఈ క్రింది హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ఫోన్ నెంబర్ ను 8074065803 /7981834205 సంప్రదించాలని పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండలంలోని భవానిపేట గ్రామంలో ఎల్లమ్మ ఆలయం వద్ద వెనకాల ఉన్న చెరువులో ప్రమాదవశాత్తు బాలుడు పడి మృతి చెందిన సంఘటన జరిగింది పూర్తి వివరాలు ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి గ్రామస్తుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి రామారెడ్డి కి చెందిన దండబోయిన అశోక్ శ్రావణి దంపతులు బంధువులతో కలిసి మాచారెడ్డి మండలంలోని భవానిపేట గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం వద్దకు వద్ద పండుగను నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడికి వచ్చినటువంటి కొందరు పిల్లలు గుడి వెనకాల ఉన్న చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు అశోక్ శ్రావణి ల కుమారుడు దండబోయిన రుత్విక్ రాజ్ ( 4) చెరువులలోని నీటి గుంతలో పడి మృతి చెందాడు దీంతో రామారెడ్డికి చెందిన పలువురు గ్రామస్తులు న్యాయం జరగాలంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



## అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం పై క్షేత్ర స్థాయిలో ఎంక్వయిరీ ప్రారంభం అయ్యింది. భీంగల్ పట్టణంలో ఈ పథకానికి 575 మంది యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. పథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులు ఎంతమంది, అనర్హులు ఎంతమందో గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ ఆధ్వర్యంలో వార్డ్ అధికారులు పట్టణంలో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల లోకి వెళ్లి పరిశీలన చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్లిన అధికారులు పథకానికి అర్హత ఉందా లేదా అనేది క్షుణ్ణంగా పరిశీలన జరిపి నివేదిక తయారు చేస్తున్నారు. పథకానికి నిజమైన అర్హులను గుర్తించేందుకు ఈ క్షేత్ర స్థాయి పరిశీలన అధికారులతో చేయడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. సర్వే లో మేనేజర్ నరేందర్, వార్డ్ అధికారులు ఉన్నారు.

## విద్యార్థులకు సెలవులున్న నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలి

**ఎస్సై మహేష్ సూచించారు**



**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండల ప్రజలకు ఎస్సై మహేష్ పలు సూచనలు చేసారు.విద్యార్థులకు ఈ నెల 24 నుంచి సెలవులున్న నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనిస్తుం డలన్నారు.చెరువులు,బావుల వద్దకు పిల్లలు ఈత,స్నానాలు వెళ్ళినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. మైనర్ బాలురకు బైక్ లు ఇవ్వకూడదన్నారు. ప్రమాదంలో జరిగే అవకాశం ఉండొచ్చు అని పిల్లలకు సెల్ ఫోన్ల ద్వారా పబ్జి గేమ్ లో ఆడుతున్న బెట్టింగులు జరిగే అవకాశం ఉందన్నారు పిల్లల కదలికలపై నిత్యం నిఘా పెట్టాలని ఎస్సై ప్రజలకు తల్లిదండ్రులకు సూచించారు.

# తెల్లదొరలను తరిమిన తొలి చెంచు వీరులు బాయన్న హనుమంతప్పలు

### ఏప్రిల్ 25: బాయన్న, హనుమంతప్పల వర్ధంతి

### గుమ్మడి లక్ష్మీనారాయణ, ఆదివాసీ రచయితల వేదిక




**రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** ఈ దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న వీరుల చరిత్ర తవ్వినకొద్దీ బయటపడుతున్నది. ఎందరో మరుగునపడిన అనామక యోధుల చరిత్రకు దర్పణమే! స్వాతంత్ర్య వత్రోత్సవాల సందర్భంలో ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తున్న గిరిజన వీరుల పోరాట పటిమ అజరామరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని నల్లమల అటవీ ప్రాంతంలో బ్రిటిష్ వారి చొరబాటును చెంచు జాతి గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆదిమ గిరిజనులైన చెంచులు బాహ్య సమాజానికి దూరమైనప్పటికీ తమ హక్కుల పోరాటంలో బ్రిటిష్ వారిని సైతం తరిమికొట్టారంటే నమ్మశక్యంగా అనిపించకపోవచ్చు. కానీ చెంచు జాతి నాయకులైన కుడుముల పెద్ద బాయన్న, హనుమంతప్పలు అల్లూరి మన్యం పోరాటం (1924) ముగిసిన తదుపరి 1930 - 1938 కాలంలోనే ఆదివాసుల జీవనాధారమైన అటవీ సంపదపై కన్నేసిన బ్రిటిష్ వారిపై పోరాటం చేయక తప్పలేదు. వీరిద్దరు చెంచులలో తొలి పోరాట వీరులుగా చిరస్మరణీయులు.

చెంచులలో తొలి పోరాట వీరుడైన పెద్దబాయన్న ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలోని తుమ్మలబయలు అనే చెంచుపెంటలో జన్మించాడు. ఆయనను పెద్ద బాయిలోడుగా కూడా పిలుస్తుంటారు. అతని తండ్రి పాపన్న చెంచులు అటవీ వనరులపైనే ఆధార పడటం కాకుండా అనాది నుండి అటవీ జంతువులను వేటాడి జీవనం సాగిస్తున్నారు. నల్లమలలోకి ప్రవేశించిన బ్రిటిష్ వాళ్ళు ఆదివాసులు అడవిలోకి వెళ్లకుండా ఆంక్షలు విధించారు. అటవీ ఉత్పత్తులు తెచ్చుకున్నవారిపై పన్నులు వసూలు చేసేవాళ్ళు. నల్లమల ప్రాంతమంతటా బ్రిటిష్ వాళ్ళు వారి జెండా ఎత్తడానికి సహకరించమని కోరగా.. పెద్దబాయన్న వారి జెండాలను వ్యతిరేకించి నిరసన తెలిపాడు. ఇంకా ఆయన ఆదివాసీలందరిని తుమ్మలబయలు కేంద్రంగా సమావేశపరచి 'బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసి తరిమివేయకపోతే తమకు జీవనం ఉండదు అని తెలిపాడు. పెట్టబోతుల ప్రాంతంలో ఆదివాసీలందరిని దాచిపెట్టి బ్రిటిష్ వారినుండి తప్పించాడు. విల్లులు, బాణాలతో చెంచు యువకులను తిరుగుబాటుకు సిద్ధం చేశాడు. బ్రిటిష్ సైన్యంలో కొందరు వీరి ధాటికి మరణించారు. దీనిని గమనించిన బ్రిటిష్ సైనికాధికారి పెద్ద బాయన్నను పట్టించినవారికి పదివేల రూపాయలు పారితోషికం ప్రకటించారు. కానీ ఎవరు బాయన్న ఆచూకీ చెప్పలేదు.

చెంచులలో మరో నాయకుడు హనుమంతప్ప బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూల్ జిల్లా కొత్తపెల్లి అనే చెంచు పెంటలో జన్మించాడు. హనుమంతప్ప మెట్రిక్యులేషన్ వరకు చదువుకున్నాడు. బ్రిటిష్ వారు ఒక మహిళను అవమానించడం కళ్ళారా చూసాడు. అతడు బ్రిటిష్ వారిని ఎదుర్కోవడానికి ఆదివాసీలను గ్రూపులుగా విభజించాడు. బాయన్న గురించి తెలుసుకున్న హనుమంతప్ప ఆయనతో కలిసి పోరాటానికి చేతులు కలిపాడు. బ్రిటిష్ వారు వీళ్లిద్దరినీ పట్టుకోవడానికి పెద్దచెరువు మీదుగా తుమ్మలబయలు చేరుకున్నారు. అకస్మాత్తుగా



సైన్యానికి చిక్కిన బాయన్న లొంగిపోయాడు. ఆ తరువాత హనుమంతప్ప కూడా దొరికిపోయాడు. వీరిద్దరినీ బ్రిటిష్ సైనికులు చెట్టుకు కట్టేసి 1938, ఏప్రిల్ 25న కాల్చి చంపారు. దేశ స్వాతంత్ర్యం కోసం, చెంచు తెగల హక్కుల కోసం కడదాకా పోరాడిన వీరి స్ఫూర్తి ఆదివాసీలందరికీ అను- సరణీయం. కర్నూల్ జిల్లా శ్రీశైలంలో ఏర్పాటు చేసిన చెంచుల సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో బాయన్న, హనుమంతప్పల విగ్రహాలను ప్రభుత్వం నెలకొల్పింది. చెంచు వీరులకు ఇవే మా అక్షర నివాళీ.



## క్రీడాకారులకు సన్మానం

### కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

**బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం ముప్కాల్ గ్రామలోని మణికంఠ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా క్రీడల అభివృద్ధి కోసం మరియు ఇంతకు ముందు జరిగినటువంటి క్రీడ పోటీల గురించి,రాబోయే రాష్ట్రస్థాయి పోటీల గురించి, నిజామాబాద్ జిల్లా కబడ్డీ టెక్నికల్ అఫిషియల్ బోర్డ్ గురించి మరియు తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది. అలాగే (2024 - 2025) లో నిజామాబాద్ జిల్లా నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి (సాయిలు,అనిల్,శాన్వి,)క్రీడాకారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆంధ్యాల లింగయ్య గారు మరియు ప్రధాన కార్యదర్శి %ఖ%.గంగాధర్ రెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ %చీ%. అంజయ్య గారు,,ఉపాధ్యక్షులు సుబ్బారావు గారు, శ్రావణ్ గారు, గంగారెడ్డి గారు, హైదర్ అలీ, జాయింట్ సెక్రటరీ. జైడి రాజ్ కుమార్, ప్రశాంత్, రాజేందర్,అనురాధ, గంగాధర్, హరిచరణ్, వినోద్ సంతోష్, జ్యోతి, శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## డిగ్రీలో అడ్మిషన్లు షురూ!

### 28 వరకు చివరి గడువు

### ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగర శివారులోని నాగారంలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం ప్రక్రియ ప్రారంభించామని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్ తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ నెల 28 లోపు తమ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. డిగ్రీలో బీ జెడ్ సీ, ఎం జెడ్ సీ, ఎంపీసీఎస్, ఎంఏసీఎస్, బీబీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఒక్కో గ్రూప్ లో ఎస్సీ(01), బీసీ (01), ఓసీ (01) సీట్లు ఉంటాయని, మిగిలిన అన్నీ సీట్లు ఎస్టీలతో మాత్రమే భర్తీ చేస్తామన్నారు. ఇంటర్ మెమో, బోనఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లు సమర్పించాలన్నారు. పూర్తి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థలాల పరిశీలన

### ఎంపిడిఓ లక్ష్మీ కాంత్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 24** పెద్ద కొడపగల్ మండలంలో కాటేపల్లీలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆమోదించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలలను ఎంపీడీఓ లక్ష్మీ కాంత్ రెడ్డి సందర్శించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇండ్లు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీల కార్యదర్శి ప్రదీప్, నాయకులు మల్లప్ప పటేల్, మొగులగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు చిత్రపటాలకు పాలబిషేకలు

### జొన్న కొనుగోలు పరిమితి పెంపుకు కృషిచేసిన ఎమ్మెల్యే తోటకు కృతజ్ఞతలు

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 24** పిట్లం మండలంలోని అల్లాపూర్ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఇప్పటివరకు ఎకరాకు 8 క్వింటాళ్లు 60 కిలోలు మాత్రమే కొనుగోలు చేస్తున్న జొన్నల పరిమితిని, ఎకరాకు 14 క్వింటాళ్లుగా కొనుగోలు చేసే విధంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో చర్చించి, కృషి చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు రైతుల తరఫున అభినందనలు తెలియజేశారు..ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఫోటోలకు పాలభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. అల్లాపూర్ గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు పాపిరెడ్డి మాట్లాడుతూ.. జొన్న కొనుగోలు పరిమితిని 14 క్వింటాళ్లకు పెంచినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.రైతుల పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. మల్లేష్ మాట్లాడుతూ.... రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. క్వింటాల్ ప్రభుత్వ మద్దతు ధర 3371 రూపాయి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 24** పిట్లం మండలములోని చిన్న కొడపగల్ సొసైటీ పరిధిలోని బుర్నపూర్ , అల్లాపూర్, పరేడ్ పల్లి, కాట్టేపల్లి గ్రామాలలో సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.ఆనంతరం సొసైటి ఛైర్మెన్ నాగిరెడ్డి మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే జొన్నలను విక్రయించాలని కోరారు. క్వింటాలుకు ప్రభుత్వ మద్దతు ధర రూ.3,371 ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. దళారులను ఆమ్మి మోసపోవద్దని సూచించారు..రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను మద్దతు ధర చెల్లిస్తు కోనుగోలు చేస్తుంది అన్నారు.రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు,నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మదర్సా కమిటీ ఆధ్వర్యంలో

# దస్తార్బంది జల్సా పోస్టర్ ఆవిష్కరణ



బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని బాబాపూర్ గ్రామంలో మదర్సా కమిటీ మత గురువుల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే దస్తార్బంది జల్సా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మత గురువు మౌలానా తాఫిక్ మాట్లాడుతూ.మద్రాసా అరేబియా మూలం -యులు -లుమ్ ట్రస్ట్ బాబాపూర్ నిర్వహించిన మూడవ దస్తార్బంది జల్సా కార్యక్రమాన్ని వార్షిక ఉస్సాం జల్సా ప్రస్తుత పరిస్థితిలో, మత సెమినరీల యొక్క ప్రాముఖ్యత అర్ధవంతమైనది. హజ్రత్ మౌలానా ముఫ్తీ అబూబకర్ జబీర్ సాహిబ్ కస్మి,దమ్మి దమాత్ బర్కతం బర్కతం నాజీమ్ -యుమాన్ -అమాన్ ట్రస్ట్ తెలంగాణకు చెందిన హైదరాబాద్ అతిథి, తెలంగాణకు చెందిన ప్రసిద్ధ వ్యక్తిత్వం ప్రసిద్ధ, తెలంగాణకు చెందిన ప్రత్యేక మదర్సా అధ్యక్షత వహించారు. హజ్రాత్ మౌలానా ముఫ్తీ అహ్మదుల్లా సాహిబ్ ఖస్మి నక్షిబ్యాదమ్మాత్ బార్కతం నాజీమ్ దారుల్ ఉలుమ్ రషీడియా మెహందీ పుట్నం-ఖాతిబ్ మసీదు గంజ్ షహీదాన్ హైదరాబాద్ హజ్రత్ మౌలానా ముఫ్తీ ఇర్ఫాన్ జామ్ జామ్ సాహిబ్ కస్మి దమ్మి దమాత్ బార్కతం నాజీమ్ నాజీమ్ మదర్సా రెహ్మాన్ అల్ -బనాట్ లో శనివారం జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మద్రాసా అరేబియా మూలం అల్ -లుమ్ ట్రస్ట్ మసీదు షేక్ షాబాజ్ వలీద్ షేక్ ఇక్బాల్ సాహిబ్, మొహమ్మద్ వాసిమ్ జైద్ వోల్డ్ మొహమ్మద్ ఇమ్రాన్ సాహిబ్, షేక్ హజిఫా వోల్డ్ షేక్ మునిర్ సాహిబ్ హాజరవుతున్నారని మౌలానా తాఫిక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు సంక్షిప్త విద్యా ప్రదర్శన ఉంటుంది. మహిళలకు సరైన కవిత ఉంటుంది.ప్రార్థన తర్వాత ప్రసంగాన్ని మతగురులు ప్రారంభిస్తారని అన్నారు. సహచరులందరూ మీ స్నేహితులు, కలిసి ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని మత గురువులు, పెద్దలు అంజుమన్ కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఫ్తీ మోసిన్ సహాబ్,హాఫిజ్ రియాజ్ సహాబ్,హాఫిజ్ ఇల్యాస్ సహాబ్, హాఫిజ్ సిరాజ్ సహాబ్,హాఫిజ్ అద్నన్, మిసభ అతీక్ సహాబ్, సైదు,సహాబ్ సయ్యద్ ఇంతియాజ్, సహాబ్ జలీల్ సహాబ్, సయ్యద్ సహాబ్, హకీం సహాబ్, షకీల్ సహాబ్, ఇక్బాల్ సహాబ్, షబ్బీర్ సహాబ్, అజీమ్ సహాబ్, సయ్యద్ అత్తరుద్దీన్, షకీల్ సహాబ్, తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

### గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 24 గ్రామాల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేట్కార్ మల్లికార్జున అప్ప అన్నారు. కామారెడ్డి జిల్లా, బిచ్కుంద మండల కేంద్రంలో పది లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషి పట్టుదల వళ్ళనే ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని తెలియజేశారు.పట్టణాల తరహాలో ప్రతి పల్లెను ఆదర్శంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్, శాఖాపూర్ తుకారం, ఖలీల్, నాగరాజు, నౌష నాయక్, గుణ గంగారం తదితరులు పాల్గొన్నారు.



## బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ (బిహెచ్‌వై) ఆధ్వర్యంలో పహాల్గాం మృతులకు సంతాపం

బాల్కొండ ఆర్ సి ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన కాల్పులలో మృతి చెందిన వారికి సంతాపంగా ముచ్కూర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతోగురువారం ర్యాలీ నిర్వహించి మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాజీ కౌన్సిలర్ నర్సయ్య , మాట్లాడుతూ ::::కేంద్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణచి వేయాలని కోరారు.ఇలాంటి అనాగరిక చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లింగం, సుమన్, తిరుపతి, తోట ప్రవీణ్, నరేష్, లింబాద్రి, హరీష్, రఘు,గంగ మోహన్, దయ ప్రవీణ్ ,నరసయ్య, నరేష్, రమేష్, గంగాధర్, నరసయ్య, తుక్కరాం శ్రీకాంత్, ప్రశాంత్ , రాము, శ్యామ్ , లక్ష్మణ్ , ప్రసాద్ , బిట్టు, బన్నీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల కలెక్టరేట్ ముందు ధర్నా విజయవంతం



ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది ఏప్రిల్ 24 అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరికీ మే నెల అంతా ఒకేసారి సెలవు ఇవ్వాలని ఈరోజు కామారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ హెల్పర్లకు ఎండలు ఉష్ణోగ్రత ఎక్కువ పెరగడం వలన ఒక నెల సెలవు ప్రకటించింది. మన తెలంగాణ ప్రభుత్వం కూడా అంగన్వాడీ టీచర్ హెల్పర్ లందరికీ మే నెల అంతా అందరికీ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ. ఎండలు పెరగడం వలన. గర్భిణీ స్త్రీలు బాలింతలు. చిన్నపిల్లలు. ఎండలు తట్టుకోలేక సెంటర్స్ లో కూడా హాజరు శాతం తగ్గిపోతుందని. చాలా అంగన్వాడి సెంటర్లలో. సౌకర్యాలు లేవు కావున. ఎండలు దృష్టిలో పెట్టుకొని మే నెల అంతా అంగన్వా టీచర్ హెల్పర్లు అందరికీ సెలవు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్, జిల్లా అధ్యక్షురాలు వి కల్పన, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబాయ్, జిల్లా ఉపాధ్యక్షులు. బి. లక్ష్మి,ఆర్. అనసూయ. యాదమ్మ. సాయ కార్యదర్శులు నందా. సిద్ధ లక్ష్మి,సురేఖ, రాణి, యాదమ్మ, దేవకర్ణ, సునీత, కవిత ,సెక్టార్ లీడర్లు రాజశ్రీ,సుజాత, శ్వేత, అశ్విని, వెంకటలక్ష్మి,సుజాత, కామారెడ్డి జిల్లాలోని ఐదు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ 300 టీచర్స్ పాల్గొన్నారు.



## నర్సింగ్ రావుపల్లిలో ఘనంగా పల్లకితో శోభాయాత్ర

నిజాంసాగర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో అఖండ హరినామ సప్తాహ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ కీర్తనార్ మహారాజులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గడిచిన ఏడు రోజులు సప్తహ కార్యక్రమంలో పాల్గొని భక్తి మార్గంలో గ్రామస్తులు నిమగ్నమయ్యారు. గురువారం సప్తహ ముగింపు సందర్భంగా గ్రామస్తులు పల్లకితో శోభయాత్రను నిర్వహించారు. గ్రామస్థులు భజనలతో, మహిళలు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్థులు ఆయురారోగ్యాలతో ఉండి, పాడిపంటలు బాగా పండాలని పల్లకి యాత్ర నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదానంతరం కమిటీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామారెడ్డి మండల ఎస్ఐ సస్పెండ్

### విధుల్లో నిర్లక్ష్యం కారణంగా..



రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) గత ఏడాది ఒక వ్యక్తి అదృశ్యమైన కేసులో విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించినందుకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన వై, నరేశ్ ను ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ సస్పెండ్ చేయడం జరిగింది. ఈ కేసులో ఫిర్యాదుదారు అనేక సార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ, ఎస్సై వై. నరేశ్ వారి గోడును పట్టించు కోకుండా, ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం చేయడమే కాకుండా, కనీసంగా ప్రాథమిక విచారణ కూడా చేపట్టకపోవడం జిల్లా ఎస్పీ దృష్టికి వచ్చింది. తక్షణమే జిల్లా ఎస్పీ ఈ విషయాన్ని తీవ్రముగా పరిగణించి విచారణను ముమ్మరం చేయగా, కేసు 48 గంటల్లో పరిష్కరించబడింది. నిర్లక్ష్యం వహించిన ఎస్సై నరేష్ పై వెంటనే ఐజీపీ కి నివేదిక పంపడంతో విషయాన్ని సీరియస్ గా తీసుకున్న ఐజీపీ ఎస్సై ని సస్పెండ్ చేయడం జరిగింది. సేవలో బాధ్యతలు విస్మరించే పోలీసు అధికారులపై సీరియస్‌గా వ్యవహరిస్తున్న జిల్లా ఎస్పీ,చట్టం ముందు ఎవరూ పెద్దవారు కాదు అన్న దృక్పథంతో చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే దిశగా పోలీసు శాఖ సమర్థంగా పనిచేస్తుందని, బాధ్యత లేకుండా ప్రవర్తించే పోలీసు సిబ్బంది పై నిఘా ఉంటుందని వారు స్పష్టం చేశారు.





## కామారెడ్డి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**రామారెడ్డి ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మన రామారెడ్డివి మండలం రెడ్డి పేట తండాకు చెందిన చందర్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా మరియు రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన మాదాసు రాజలింగం కోశాధికారిగా ఎన్నికైన సందర్భంలో సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాజీ కాలభైరవ టెంపుల్ చైర్మన్ గంజి సతీష్ గుప్తా మరియు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్ పాల్గొనడం జరిగినది.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థలాల పరిశీలన

**నిజాంసాగర్ ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి** నిజాంసాగర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఆమోదించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల గురించి పలు గ్రామాలను గురువారం ఎంపీడీవో గంగాధర్ సందర్శించారు. ఇందులో భాగంగా నర్సింగ్ రావుపల్లి, ఆరేపల్లి, గోర్గల్, మంగళూరు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలాలను ఎంపీడీవో పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇండ్లు కల్పిస్తామని, అందులో భాగంగా గ్రామ పంచాయతీల స్థలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీల కార్యదర్శులు, నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి):** బంధువుగా వచ్చి ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి ఓ వ్యక్తి మృత్యువాత పడ్డ ఘటన మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన చాకలి శివనీల బంధువైన చాకలి పెంటయ్య(67) బోనాల పండుగ నిమిత్తం బాచేపల్లి గ్రామం నుంచి నాగిరెడ్డిపేట గ్రామానికి వచ్చాడు.శివనీల ఇంటి వెనుక చింత చెట్టు నుంచి చింతకాయలు తెంపుతుండగా చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు.దింతో ప్రథమ చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోకి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించామని డాక్టర్లు పరిశీలించి మార్గ మధ్యంలో చనిపోయాడని కుమారుడు చాకలి తుకారాం పిర్యాదులో పేర్కొన్నారు.కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

## భూభారత్ చట్టంపై ప్రజలకు

# అవగాహన కల్పించాలి

మొదటి పేజీ తరువాయి...

కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు.అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. బిర్కూర్ గ్రామస్తుడు రవి మాట్లాడుతూ, తమ



గ్రామంలో సర్వే నెంబర్ 228 లోని సమస్యను పరిష్కరించాలని కోరారు. సాయిబాబా మాట్లాడుతూ, పట్టాలు ఉండి భూమి లేదని, భూ భారతి ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతులకు చట్టాల గురించి ఈ ప్రభుత్వం తెలియజేయడం హర్షణీయం అని కిషోర్ తెలిపారు.నసురుల్లబాద్ గ్రామ రైతు నగేష్ మాట్లాడుతూ ప్రజల వద్దకు అధికారులు రావడం ప్రజాపాలన ప్రభుత్వమని అన్నారు. రైతుల సమస్యలు భూ భారతి తో పరిష్కరించాలని తెలిపారు. గంగారం మాట్లాడుతూ ధరణీ వలన పరిష్కారం.కానీ సమస్యలు భూ భారతి చట్టం తో పరిష్కరించాలని కోరారు. నసురుల్లాబాద్ మండల ప్రత్యేక అధికారి దయానంద్ మాట్లాడుతూ, రైతుకు భూమి యొక్క రికార్డు లు బాగుంటే రైతు ధైర్యంగా ఉంటాడని తెలిపారు. ధరణీ వలన ఎన్నో కేసులు పరిష్కారం కాకుండా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యత పేరిట రైస్ మిల్లర్లు చేస్తున్న దోపిడీను నిరసిస్తూ రోడ్డెక్కిన రైతులు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్24(ప్రజాజ్యోతి):** వరిధాన్యం నాణ్యత లేదని రైస్ మిల్లర్లు లారీలను అన్లోడింగ్ చేయడం లేదని ఆగ్రహించిన రైతులు వరి ధాన్యం తూకంను నిలిపివేసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు.నాగిరెడ్డిపేట మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ పరిధిలో గల ఛీనూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కాగా ఇప్పటి వరకు గ్రామంలోని కొనుగోలు కేంద్రం నుంచి 07 లారీల వరిధాన్యాన్ని లోడ్ చేసి వివిధ రైస్ మిల్లులకు పంపించారు.ఇట్టి రైస్ మిల్లర్లు వరి ధాన్యం నాణ్యతగా లేదని ఔటన్ సరిగ్గా రావడం లేదని సాకులు చెప్తున్నారని లారీలను అన్ లోడింగ్ చేయకుండా అలాగే ఉంచారని,ఇట్టి విషయంపై సొసైటీ సిబ్బందిని సంప్రదించగా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని,ఔటన్ పేరుతో సొసైటీ వారు,రైస్ మిల్లర్ల తో కుమ్మకై సంచికి అదనంగా ఒకటిన్నర కిలోల తరుగును అడుగుతుండడం జరుగుతుందని రైతులు ఆరోపించారు.ఈ మేరకు గురువారం రైతులు మండల కేంద్రంలోనీ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.విషయం తెలుసుకున్న తహశీల్ధార్ శ్రీనివాస్ రావు,సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్,ఎస్సైలు మల్లారెడ్డి,మహేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు.మొండికేసిన రైతులు మీ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారి ధర్నాను విరమించారు.చినూర్ గ్రామానికి చెందిన లారీలను ఇదివరకు మాచారెడ్డి మండలంలోని ఫరీద్ పేట గ్రామానికి చ్పందిు శ్రీ సాయి మహాదేవ్ రైస్ మిల్లుకు తరలించేవారని,ఇప్పుడు అదే మండలంలోని భావానిపేట్ గ్రామానికి చెందిన మహేశ్వర రైస్ మిల్ మార్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినూర్ గ్రామా రైతులు తదితరులు పాల్గొన్నారు.





## పహాల్గంలో హిందువులపై మరణకారులను వ్యతిరేకిస్తూ నివాళి

**రామారెడ్డి ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి)** విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ రామారెడ్డి ప్రకాండ శాఖ కామారెడ్డి జిల్లా జమ్మూ కాశ్మీర్ పహల్ గామ్ లో హిందువులపై మారణకాండను వ్యతిరేకిస్తూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ దుర్గా వాహిని మాతృశక్తి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న హిందువుల పై దాడి లో నిరసన ప్రదర్శనలొ క్యాండిల్ ర్యాలీ తీయడం జరిగింది బస్టాండ్ నుంచి బండ కొమ్ము జి వరకు జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల చేతిలో మరణించిన హిందువులకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.

